# Sri A.S.N.M Govt College (A)
# Palakol, W.G.DT, A.P

# Press Clippings of College Activities

# WORLD BOOK DAY (23-04-2022)

Eenadu

## స్నేహితుడి కంటే గొప్పది పుస్తకం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: మంచి స్నేహితుడి కంటే పుస్తకం గొప్పది అని స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి అన్నారు. ఆ కళాశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల ఆనందం, అనుభూతి కలుగుతాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేనప్పుడు పుస్తకం ద్వారానే విజ్ఞానం ఆర్జించేవారని చెప్పారు. ఇప్పటికీ దాని స్థానాన్ని కోల్పోలేదన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Andhra Jyothi

## ప్రపంచ పుస్తక దినోత్సవం



సభలో మాట్లాడుతున్న పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజరాజేశ్వరి

భీమవరం ఎడ్యుకేషన్/ పాలకొల్లు అర్బన్/ పెంటపాడు, ఏప్రిల్ 23 : పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యం కలుగుతుందని భీమవరం ఆదిత్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. కళాశాలలో శనివారం ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ బి.మాధవశ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పీహెచ్‌వీవీ బ్రహ్మం, గ్రంథాలయ అధికారి ఎస్.సత్యయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ సైన్సెస్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర టి.రాజరాజేశ్వరి, లైబ్రరీ ఇన్‌చార్జి టి.కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పెంటపాడు సత్యా వెంకటేశ్వరరావు స్మారక గ్రంథాలయంలో శనివారం పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి జి.రాంబాబు, పాఠకులు పాల్గొన్నారు.

Sakshi



## ఏఎస్ఎన్ఎంలో పుస్తక దినోత్సవం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: చదవడం వల్ల కలిగే ఆనందం, అనుభూతి చాటి చెప్పడం, పుస్తక పఠనాన్ని విస్తృతం చేయడమే ప్రపంచ పుస్తక దినోత్సవం ప్రధాన లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అన్నారు. శనివారం స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్సెస్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి మాట్లాడుతూ ప్రసిద్ధ ఆంగ్ల నాటక రచయిత విలియం షేక్‌స్పియర్ వర్ధంతిని పుస్తక దినోత్సవంగా జరుపుతారన్నారు. లైబ్రరీ ఇన్‌చార్జ్ టి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

01-05-2022

Sakshi

# ఏఎస్ఎన్ఎం కళాశాలలో జల్‌శక్తి క్యాంపెయిన్

పాలకొల్లు సెంట్రల్: విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణాదారమని కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. శనివారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జల్‌శక్తి అభియాన్‌లో భాగంగా వాటర్ కన్జర్వేషన్ క్యాంపెయిన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ ప్రాణాదారమైన నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వి.యామిని, బి.సుబ్బలక్ష్మి, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

26-06-2022

# ఏఎస్ఎన్ఎం కళాశాలలో జలశక్తి అభియాన్



**మొక్కలు నాటుతున్న కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు**

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జలశక్తి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం బోటనీ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి, జలశక్తి కో ఆర్డినేటర్ డాక్టర్ వి,యామిని, బోటనీ విభాగం అధ్యాపకులు డాక్టర్ వై.విజయ్‌కుమార్, జువాలజీ విభాగం ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Sakshi

02-07-2022

Sakshi

# ఘనంగా అల్లూరి జయంత్యుత్సవాలు

సాక్షి

2-7-2022



ర్యాలీ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, స్కిల్ డెవలప్మెంట్ సెక్టార్ పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలోఅల్లూరి సీతారామరాజు 125వ జయంత్యుత్సవాలను నిర్వహించారు. శుక్రవారం కళాశాలలో అజాద్కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కళాశాల నుండి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం యడ్లబజారు సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ పీఓఎస్ ఎం.రామకృష్ణ, బి.సుబ్బలక్ష్మి, వై.విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

03-07-2022

Sakshi

# ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

**పాలకొల్లు సెంట్రల్:** జిల్లాలోనే అత్యాధునికమైన సౌకర్యాలతో నైపుణ్యం కలిగిన విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (ఏఎస్ఎన్ఎం) ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. శనివారం కళాశాలలో తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యా రంగంలో ఐదు దశాబ్దాలు పైగా అనుభవం కలిగిన ఈ విద్యా సంస్థ రెండు పర్యాయాలు ఎన్ఏఏసీ (నాక్)గుర్తింపు పొందిన అటానమస్ కళాశాల అని అన్నారు. కళాశాలలో అనేక నూతన గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. బీఎస్సీ గ్రూప్‌లో (ఎం.ఎస్.డీఎస్) మ్యాథ్స్, స్టాటస్టిక్, డేటా సైన్స్, (హెచ్‌బీసీ) హార్టికల్చర్, బోటనీ, కెమిస్ట్రీ, (ఏటీజెడ్‌సీ), అగ్రికల్చరల్ టెక్నాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ, (బి.జెడ్.సి) బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, బీ.ఏ గ్రూప్‌లో (ఈపీసీఏ) ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, పీజీలో అగ్రికల్చరల్, బోటనీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ వంటి గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకా అదునాతనమైన కంప్యూటర్ ల్యాబ్స్ మరియు డిజిటల్ లైబ్రరీ, కళాశాలలో విద్యార్థులకు తప్పనిసరిగా ఐడీ కార్డు మరియు యూనిఫామ్, వర్చువల్ తరగతులు, డిజిటల్ తరగతి గదులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఫెసిలిటీ, ఇంటర్నెట్ అండ్ వైఫై, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విద్యాబోధనలు, పోటీ పరీక్షలకు కెరియర్ గైడెన్స్ శిక్షణ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం వంటి ఎన్నో సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం కళాశాలలో ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకురాలు బి.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 3-7-2022

08-07-2022

ANDHRA JYOTHI

# విద్యార్థులు భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలి




మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

పాలకొల్లు, జూలై 7: భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవడం విద్యార్థుల చేతుల్లోనే ఉందని మున్సిపల్ కమిషనర్ ఎన్ ప్రమోద్ కుమార్ అన్నారు. ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటానమస్) గురువారం ఫ్రెషర్స్ డే కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. కమిషనర్ ప్రమోద్ కుమార్ మాట్లాడారు. కళాశాల స్థల దాత మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి సత్యనారాయణమూర్తి మనుమలు అద్దేపల్లి బాల గంగాధర్, రవీంద్రకుమార్ మాట్లాడారు. ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ డిగ్రీ, పిజీ కళాశాలలో సుమారు 800 మంది విద్యనభ్యసిస్తున్నట్టు తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

16-07-2022
(Sakshi)

# ఏఎస్ఎన్ఎం కళాశాలలో కంటి వైద్య శిబిరం




కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాజవల్లి రాధారమణ లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం విద్యార్థులకు కంటి పరీక్షలు, అధ్యాపకులు, సిబ్బందికి సుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ సహకారం ఎంతగానో ఉందన్నారు. అలాగే కళాశాల దత్తత గ్రామాలైన కొంతేరు, వరదనం గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా కేబినెట్ ప్రెసిడెంట్ కొమ్ముల మురళీకృష్ణ, లయన్స్ ప్రెసిడెంట్ ముత్యాల సత్యనారాయణ, అధ్యాపకులు బి. సుబ్బలక్ష్మి, రామకృష్ణ, లయన్స్ జోన్ చైర్మన్ కట్టా రామకృష్ణ పాల్గొన్నారు.

03-08-2022

Sakshi

# ఏఎస్ఎన్ఎం కళాశాల ఆరో సెమిస్టర్ ఫలితాల విడుదల



ఆరో సెమిస్టర్ పలితాలు విడుదల చేస్తున్న ఏఎస్ఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్

పాలకొల్లు సెంట్రల్: కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల ఆరవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యానారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఈ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థిని చదలవాడ దీప్తి 92.3 శాతంతో మొదటి స్థానం సాధించిందన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.కృష్ణ పాల్గొన్నారు.

09-08-2022

Sakshi

# డిగ్రీ ప్రవేశాలకు 15 వరకూ పొడిగింపు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఈ నెల 15 వరకూ దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి సోమవారం తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

8

13-08-2022

Eenadu

# వారసులుగా నడవడమే.. నిజమైన నివాళి..!

స్వాతంత్ర్య అమృత మహోత్సవం

**పాలకొల్లు, న్యూస్‌టుడే**

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు వారి వారసులుగా నిలవడమే వారికిచ్చే నిజమైన నివాళి అని పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తెలిపారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సమర యోధులకు నిజమైన నివాళి అంటే అనే అంశంపై 'ఈనాడు' స్ఫూర్తితో శుక్రవారం కళాశాలలో నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పలువురు పాలుపంచుకున్నారు. ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి, అధ్యాపకులు బి.సుబ్బలక్ష్మి, పి.కృష్ణ, ఎం.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



అభిప్రాయాలు రాస్తున్న విద్యార్థులు

### వారి కలల సాకారానికి..



సమర యోధులు కలలుగన్న స్వరాజ్యాన్ని సార్థకం చేయాలి. నేటి యువత ఆ బాధ్యతను తీసుకోవాలి. వారి జీవితగాథలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరాన్ని గుర్తించాలి. దేశానికి సంబంధించిన ప్రతి అంశంలోను కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు సాగాలి. **- బి.లలితాసాయి దుర్గ, బీఎస్సీ, రెండో సంవత్సరం**

### మూడు రంగులు రెపరెపలాడాలి

జాతీయ జెండాలో ఉన్న మూడు రంగులు దేశమంతటా పాడిపంటల్లోను, త్యాగంలోను, శాంతిలోను రెపరెపలాడాలి. అదికదా నిజమైన నివాళి అంటే. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే కాదు వీరుల త్యాగాలను నిత్యం స్ఫూర్తిగా తీసుకొని యువత నడుచుకోవాలి.

**- డి.రత్నం, బీఎస్సీ, మొదటి సంవత్సరం**

### స్ఫూర్తి పొందాలి...



యోధులు, మహానుభావులు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఉదాహరణకు అంబేడ్కర్ అంటరానితనాన్ని చవిచూశారు. చైతన్యంతో రాజ్యాంగ రూపకర్తగా దానిని నిర్మూలించడానికి అహర్నిశలు శ్రమించారు. మనం కూడా అలాంటి స్ఫూర్తిని అందిపుచ్చుకుని సమస్యలు రూపుమాపాలి. **- జి.హారిక, బీఎస్సీ, మొదటి సంవత్సరం**

### ఇంటికో సైనికుడుండాలి



దేశాన్ని దేశనాయకుల మనోభావాలను కాపాడుకోవాలి. దీనికోసం ఇంటికో సైనికుడు తయారుకావాలి. వీలున్నప్పుడల్లా పేదలకు సాయం అందించాలి. ప్రతిసందర్భంలోను సమాజం కోసం పాటుపడాలి. **- ఎం.మురళీకళ్యాణ్, బీఎస్సీ మొదటి సంవత్సరం**

### ఉన్నతంగా ఎదుగుదాం..



దేశనాయకులు భారత దేశం ఉన్నత స్థాయిలో ఉండాలని వారి జీవితాలనే త్యాగం చేశారు. ప్రస్తుత యువత కూడా ఉన్నత స్థానాలకు ఎదగాలనే దృఢ నిశ్చయంతో కృషిచేయాలి.

**- బి.రేష్మ, బీఎస్సీ మొదటి సంవత్సరం**

### యోధుల కలలు నిజం చేద్దాం..



ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన యోధులు ఏ కలలు కన్నారో వాటిని మన ద్వారా సార్థకం చేయాలి. మనలో మార్పు రావాలి. తద్వారా సమాజంలో మార్పుకోసం కృషిచేయాలి. మనమంతా దేశం ఉన్నతికి కృషిచేయడమే నిజమైన నివాళిగా భావిస్తా.

**- కె.మౌనిక, బీఎస్సీ, మొదటి సంవత్సరం**

### ఏకత్వం చాటాలి

భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకత. దానిని మరింత బలంగా చాటాలి. ప్రతిజిల్లాలో ఉన్న ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా పాటించగలిగినప్పుడే నాయకులకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుంది. దానికోసం యువత కృషిచేయాలి **- బి.రితిక, బికామ్, మొదటి సంవత్సరం**

14-08-2022
Andhra Jyothi

## ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో క్రీడా పోటీలు

పాలకొల్లు అర్బన్, ఆగస్టు 13: స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా కళాశాలలో అంతర్గత క్రీడా పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, షటిల్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రెండో రోజు పోటీలు నిర్వహించి విజేతలకు సోమవారం స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రిన్సిపల్ పతాక ఆవిష్కరణ అనంతరం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

15-08-2022
Eenadu

# స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుందాం

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్థానిక పుర పాలక సంఘ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మల సెంటర్ వరకు 75 అడుగుల జాతీయ జెండాతో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడారు. గాంధీబొమ్మల కూడలిలో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీగా జనం తరలిరావడంతో రహదారులపై మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యుడు పెల్లం ఆనందప్రకాశ్, మేకా శేషుబాబు, యడ్ల తాతాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, పట్టణ సీఐ ఎస్. అకీల్‌జమ పాల్గొన్నారు. స్థానిక ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో జాతీయజెండాతో విద్యార్థులు 75 ఆకృతిలో ప్రదర్శన నిర్వహించారు.

**నరసాపురం, న్యూస్‌టుడే:** స్వాతంత్ర్యం గొప్పతనాన్ని నేటి తరానికి చాటేందుకు ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగరవేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా నరసాపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో హర్ ఘర్ తిరంగా ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రసాదరాజు పాల్గొని ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ★ పట్టణంలోని చినమామిడిపల్లి భగవద్గీత పాఠశాల ఆధ్వర్యంలో చిన్నారులు భారతమాత, వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో జాతీయ జెండాలు ధరించి ప్రదర్శన నిర్వహించారు.


సమరయోధుల వేషధారణలో విద్యార్థులు


పాలకొల్లు: 75 ఆకృతిలో జాతీయజెండాతో విద్యార్థులు





**క్షీరారామం గాలిగోపురంపై..**

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగా నినాదంతో పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ గాలిగోపురంపై ఆదివారం జాతీయజెండా ఎగురవేశారు. గోపురంపై [illegible] జెండాతోపాటు జాతీయజెండా ఎగరవెయ్యడం ఆలయానికి వచ్చిన భక్తులు ప్రత్యేకంగా తిలకించారు.


పాలకొల్లులో...


నరసాపురంలో...

24-08-2022
Eenadu

29-08-2022
Eenadu

# ప్రభుత్వ కార్యాలయాలు.. పచ్చని ప్రాంగణాలు

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** పచ్చని వాతావరణం కల్పిస్తే ఉద్యోగులు మరింత సమర్థంగా పనిచేస్తారు. ఈ నేపథ్యంలోనే మొక్కల పెంపకం ఆవశ్యకతపై ప్రభుత్వం ప్రచారం కూడా చేస్తోంది. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పలుచోట్ల గతంలో నాటిన మొక్కలు పెరిగి పెద్దవై కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలకు నీడనిస్తున్నాయి. పాలకొల్లు పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల వద్ద ఉన్న చెట్లు ఆహ్లాదకరంగా మారాయి. ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల, మండల పరిషత్తు కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న పచ్చని చెట్లు ఆయా కార్యాలయాలకు అందాన్ని తెచ్చిపెట్టాయి. కార్యాలయాల చుట్టూ ఏపుగా ఎదిగిన చెట్ల వనంలా చెట్ల మధ్యలో కార్యాలయం ఉన్నట్లు కనిపిస్తాయి. వివిధ పనులపై వచ్చే ప్రజలు, కార్యాలయ సిబ్బందికి ఆహ్లాదాన్ని ఇవ్వడంతో పాటు వివిధ జీవజాతులకు ఆవాసాలుగా మారి పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుతున్నాయి.



తహసీల్దార్ కార్యాలయంలో చెట్లు



ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఇలా..

సోమవారం 29 ఆగస్టు 2022

## అక్టోబర్ 14న ప్రభుత్వ డిగ్రీ కళాశాల 50వ వార్షికోత్సవం

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల 50వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని గుబ్బల ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్ అన్నారు. మాజీ కౌన్సిలర్ మేడికొండ శ్రీనివాస చౌదరి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆదివారం మాట్లాడారు. అనంతరం గోడపత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడికొండ శ్రీనివాసచౌదరి, మేడికొండ రాందాసు, కత్తుల రామ్మోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

29-08-2022
Sakshi

## 14న ఏఎస్ఎన్ఎం కళాశాల 50 వసంతాల వేడుకలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 50 వసంతాల వేడుకలు నిర్వహించనున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 50 వసంతాల వేడుకల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 14వ తేదిన ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ వేడుకలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధ చేస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో కళాశాల పూర్వ విద్యార్థులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.


50 వసంతాల కరపత్రాలను విడుదల చేస్తున్న గజల్ శ్రీనివాస్ తదితరులు

వేడుకలు నిర్వహణకోసం త్వరలో కమిటీని ఏర్పాటుచేస్తామన్నారు. పూర్వ విద్యార్థులు మేడికొండ శ్రీనివాసరావు, రావూరి చాచా, అద్దాల వాసుదేవరావు, వంగా నరసింహరావు, కత్తుల రామమోహనరావు, విటాకుల రమణ, అద్దాల సత్యనారాయణ (నాని), బొక్కా రమాకాంత్, రావూరి అప్పారావు, రెడ్డప్ప ధవేజిలు పాల్గొన్నారు.

29-08-2022
Andhra Jyothi

## అక్టోబర్ 14న ఏఎస్ఎన్ఎం కళాశాల స్వర్ణోత్సవాల సంబరాలు

పాలకొల్లు టౌన్, ఆగస్టు 28: డాక్టర్ గజల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అక్టోబర్ 14న అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల 50 వసంతాల వేడుక నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక మేడికొండ శ్రీనివాస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో డాక్టర్ గజల్ చారిటబుల్ ట్రస్టు సొంత ఖర్చుతో కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నామన్నారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు కత్తుల రామ్మోహనరావు, బొక్కా రమాకాంత్, మేడికొండ శ్రీనివాస్, విటాకుల వెంకట రమణ, మేడికొండ రామదాసు, వంగా నరసింహారావు, చక్రావధానుల రెడ్డప్ప ధవేజీ, ఆర్వీ అప్పారావు, రావూరి చాచా, అద్దాల నాని, డాక్టర్ నరేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ విడుదల చేస్తున్న గజల్ శ్రీనివాస్

సాక్షి 31-08-2022

# ఘనంగా ఏఎస్ఎన్ఎం కళాశాల వార్షికోత్సవం

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి అధ్యక్షతన 55వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ మాట్లాడుతూ నేడు ఈ కళాశాలలో ఇంత మంది విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించారంటే దానికి ప్రధాన కారణం స్థల దాత అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి దాతృత్వమేనని కొనియాడారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే మట్టి గణపతులనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీడీసీ సెక్రటరీ డాక్టర్ రాఘవులు, బి రమాకాంత్, జి శ్రీనివాసరావు, విద్యార్థుల కమిటీ కన్వీనర్ టి కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల వార్షికోత్సవంలో మట్టి గణపతులతో ఎమ్మెల్యే నిమ్మల, యడ్ల తాతాజీ

ఆంధ్రజ్యోతి 31-8-2022



ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

## ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

పాలకొల్లు అర్బన్, ఆగస్టు 30: కళాశాల స్థాయి నుంచి విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 55వ వార్షికోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ ప్రతీ వారు విద్యావంతులు కావాలని అప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. కళాశాల నెలకొల్పడానికి అప్పటి ఎమ్మెల్యే అడ్డేపల్లి సత్యనారాయణ మూర్తి చేసిన వితరణ వివరించారు. ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ కళాశాల పురోభివృద్ధిని, వార్షిక నివేదికను వివరించారు. కళాశాల ఆవరణలో బోటనీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, వినాయకచవితి పండుగ సందర్భంగా కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో కాలుష్య రహితమైన మట్టి గణనాథుల విగ్రహాల పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి నాయకులు బొక్కా రమాకాంత్, యడ్ల తాతాజీ, సీపీడీసీ కార్యదర్శి బి రాఘవయ్య, జి శ్రీనివాసరావు, విద్యార్థుల కమిటీ కన్వీనర్ టి.కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు 6-9-2022



పాలకొల్లు: మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాస్

# గురువులపైనే దేశ భవిత

**పాలకొల్లు, పాలకొల్లు పట్టణం, పాలకొల్లు గ్రామీణ, యలమంచిలి, న్యూస్‌టుడే:** ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లోని అన్ని విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ గురువులపైనే దేశ భవిత ఆధారపడి ఉందన్నారు. విద్యా విధానంతోనే దేశ ప్రగతి ముడిపడి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు. మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక లజపతిరాయ్‌పేట మాంటిస్సోరి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ సీఐ ఎస్.అవిలేజమ ముఖ్యఅతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులు వాసా లక్ష్మణకుమార్, బడుగు శ్రీమూర్తులను ఘనంగా సత్కరించారు. స్థానిక లయన్స్ సామాజిక భవనంలో ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం, యునైటెడ్ కాపు క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. వైకాపా కార్యాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి జడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీవర్స్‌కాలనీ మున్సిపల్ పాఠశాల, జీవీఎస్‌వీఆర్ఎం ప్రాథమిక పాఠశాల, ఏఎస్ఎన్ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు గురువులను ఘనంగా సత్కరించారు. పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పెదగరువు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరించారు. పాలకొల్లు లయన్స్ గ్రామీణ క్లబ్ ఆధ్వర్యంలో కాంతేరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు.


కొడమంచిలిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు


నరసాపురం: సహస్రావధాని కడిమిళ్ల, పలువురు గురువులను సన్మానిస్తున్న విద్యార్థులు


యర్రంశెట్టిపాలెంలో ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచి ముత్యమాంబ, గ్రామస్థులు

**ఆచంట, పోడూరు, న్యూస్‌టుడే:** మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ ఆధ్వర్యంలో కొడమంచిలి పంచాయతీ కార్యాలయంలో డాక్టరు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆచంట భవ్య భారతి విద్యానికేతన్‌లో ఉపాధ్యాయులను సత్కరించారు.

పోడూరు మండలంలో ఎంతివా ఏఎస్‌కేవీ ప్రేమజ్యోతి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను సత్కరించారు. పి.పోలవరం ప్రాథమిక పాఠశాలలో హెచ్.ఎం.తాళాబత్తుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. గుమ్మలూరులో ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్యకుమార్‌ను ఎంఈసీ సభ్యులు, విద్యార్థులు సత్కరించారు.

**నరసాపురం, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** నరసాపురం శ్రీసూర్య కళాశాలలో భూపతి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సత్కార సభలో సహస్రావధాని కడిమిళ్ల వరప్రసాద్, గుబ్బల గాంధీ పాల్గొని మాట్లాడారు. అనంతరం గురువులు విశ్రాంత ఉపాధ్యాయులు రాయుడు లక్ష్మణ్, ముప్పూరి శ్రీరామమూర్తి తదితరులను ఘనంగా సత్కరించారు. రాయల్ క్లబ్ నరసాపురం ఆధ్వర్యంలో తెలగా కల్యాణ మండపంలో చినమిల్లి సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో న్యాయవాది జీవీకే రామారావు తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆదిపరాశక్తి నృత్యనికేతన్ నాట్యాచారిణి వి.అనంతలక్ష్మి, విశ్రాంత ఎంఈవో దీర్ఘ లక్ష్మణప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కానపరెడ్డి సూర్యనారాయణ, కటకం శెట్టి నారాయణరావు, యడ్లపల్లి స్వామి, పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. యర్రంశెట్టిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు కానపరెడ్డి సూర్యనారాయణను, ఉపాధ్యాయులను సర్పంచి యర్రంశెట్టి నాగముత్యమాంబ, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. సీతారాంపురం పాఠశాలలోని అల్లూరి సీతారామరాజు జడ్పీ ఉన్నత



ఆంధ్రజ్యోతి 6-9-2022



తణుకులో కమలాదేవికి సత్కారం



పాలకొల్లు ఎఎస్ఎస్ఎం కళాశాలలో గురుపూజోత్సవం



భీమవరం బధిర పాఠశాల విద్యార్థు

# గురు దేవోభవ

## ఉపాధ్యాయులకు సత్కారం

భీమవరం టౌన్, సెప్టెంబరు 5 : భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనదని, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత స్థానం గురువు దేనని ఎస్‌ఆర్‌కేఆర్ సీఈ పీవీపీఎస్.వర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఛాంబర్‌ఆఫ్ కామర్స్‌భవనంలో 32 మంది ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులను సత్కరించారు. యూనియన్ బ్యాంకు డీప్ మేనేజర్ డి నిర్మలజ్యోతి, సీఎస్ఎన్ కళాశాల కార్యదర్శి చీడే సత్యనారాయణ, చెరుకువాడ రంగసాయి తదితరులు మాట్లాడారు. ఆదిత్య జూనియర్ కళాశాల, శ్రీవెంకటేశ్వర బధిర పాఠశాల, డీఎన్ఆర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

● ఆకివీడు: దేశ భవిష్యత్‌ను మార్చగలిగే శక్తి ఉపాధ్యాయులదేనని లయన్స్ రీజియన్ కోఆర్డినేటర్ రుద్రరాజు సూర్యనారాయణరాజు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆకివీడు, ఆదర్శ, అభయ లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు ఉండ్రమట్ల సాంబశివరావు, టి.నాగేశ్వరరావు, కేవీ దుర్గారావు, ఎస్.రాజ్యలక్ష్మి, హరి వెంకట సత్యసాయి బాబు, ఎండీ నాజర్, డి.సరళ, పి.లక్ష్మణరావు, వి.రాజైన్ ప్రవీణ్, ఎండీ షాహిద్ ఉన్నీసాను సోమవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల దగ్గర ఎక్కువ గడపడంతో భారతీయ సమాజం తల్లిదండ్రుల తర్వాత స్థానాన్ని ఇచ్చి సముచితరీతిన సత్కరించిందన్నారు. పెన్మమ రాజు మురళీరాజు, ఎండీ అహ్మద్, యు.నరసింహరాజు, నెల్లి సతీష్‌కుమార్, మంత్రి శ్రీరమేష్, సన్నిధి రాజా, నేరెళ్ల అయ్యప్ప విజయ్, జాకీర్, లంక శ్రీకాంత్, జక్కీ గుర్రం శ్రీనివాసరావు, ఆరిఫ్, నేరెళ్ళ రామ వెంకయ్య రుద్రరాజు శ్రీనివాసరాజు, దాసరి సత్యనారాయణ, చింతలపాటి శ్రీనివాసరాజు, కందుల అప్పారావు, నరసింహం, షరీఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉన్నత పాఠశాలలో (ఉన్నపాలెం స్కూల్‌లో) ఉపాధ్యాయులను టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం ఉమా ఘనంగా సన్మానించారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు తాళ్ళ సత్తిరెడ్డి దంపతులను ఎమ్మెల్యే మంతెన రామరాజు సన్మానించారు.

● పాలకొల్లు రూరల్ / అర్బన్: మండలంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. 9మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, సలాది రామచంద్రరావు, శ్యాంబాబు, ఎటీఎం నాని, గాదె వెంకన్న, జక్కంపూడి కుమార్, ముత్యాల రామారావు, నాగార్జున, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ సేవా సంస్థలు గురుపూజోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.రాజారాజేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో



భీమవరంలో 34 మంది ఉపాధ్యాయులకు సత్కారం

జడ్పీ చైర్మన్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యాపకులను సత్కరించారు.

● నరసాపురం టౌన్: పట్టణం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. వైఎన్ కళాశాలలో అధ్యాపకులు శాంతి, ప్రిన్సిపాల్ అప్పారావు, భావనారాయణ, రాయల్ క్లబ్ ఆధ్వర్యంలో 12 మంది ఉపాధ్యాయుల్ని, సూర్య కాలేజీలో కడిమెళ్ల, ప్రిన్సిపాల్ రామూర్తి, బీజేపీఎస్ కాలేజీలో ప్రిన్సిపాల్ సిరజను, మండలంలోని వైఎస్‌పాలెంలోని జెడ్పీస్కూల్‌లో పని చేస్తున్న పది మంది ఉపాధ్యాయులు, సీతారాంపురం సౌత్ హైస్కూల్‌లోని ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సోని, సర్పంచ్ వైఎస నాగముత్యామాంబ, రాజ్యలక్ష్మి, కోటిపల్లి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

● ఆచంట: మండలంలో పలుచోట్ల ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకగా జరిగాయి. కొడమంచిలి హైస్కూలులో సర్పంచ్ సీతారామ్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● పెనుగొండ: పెనుగొండలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వ

సాక్షి 22-9-2022

# ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి చర్యలు

**పాలకొల్లు అర్బన్:** పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ స్వర్ణోత్సవాలు విజయవంతం చేయడానికి తన వంతు సహకారం అందిస్తానని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. అక్టోబర్ 14న కళాశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి, కళాశాల అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని గజల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, గజల్ మాస్ట్రో డా.గజల్ శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు బుధవారం తిల్లపూడిలో శ్రీనివాస్‌ని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వారితో కొన్ని విషయాలు చర్చించారు. కళాశాలకు నాడు–నేడు పథకంలో నిధులు ప్రతిపాదించామన్నారు. నిధులు మంజూరు చేస్తూ జీవో కూడా రానుందన్నారు. ముందుగా కళాశాల ఆవరణ అంతా పరిశుభ్రం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. మరో రెండు రోజుల్లో కళాశాల విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బందితో కళాశాల ప్రాంగణమంతా పరిశుభ్రం చేయడానికి ఆదేశాలిచ్చినట్లు శ్రీనివాస్ చెప్పారు. కళాశాల అభివృద్ధికి సుమారు రూ.25 కోట్లు వరకు అవసరం ఉందన్నారు. ఈ నిధులు మంజూరు చేయాలని సీఎం జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో పూర్వ, ప్రస్తుత అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది 50 మందిని సత్కరించనున్నట్లు చెప్పారు. అలాగే కళాశాల స్వర్ణోత్సవాలు ప్రారంభించి సుమారు ఏడాది పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా దాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులను ఈ స్వర్ణోత్సవాల్లో సత్కరించనున్నట్లు చెప్పారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, సర్పంచ్ నడపన శ్రీనివాస్, గుమ్మాప్పు సూర్యవరప్రసాద్, నడపన తాతాజీ, రువన సతీష్‌తో పాటు శ్రీనివాస్‌ని కలిసినవారిలో పూర్వ విద్యార్థులు బొక్కా రమాకాంత్, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, మేడికొండ శ్రీనివాస్, పైలా రాజశ్రీ, మద్దా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్‌తో ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థులు

24-09-2022 Eenadu

# ఇదే స్ఫూర్తి కొనసాగాలి: జడ్పీ చైర్మన్

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** కళాశాలలు, పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దడమే స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కవురు శ్రీనివాస్ అన్నారు. జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాగంగా ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎంపీపీ దిట్టకవి కనకలక్ష్మి ఏడుకొండలు, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు యడ్ల తాతాజీ, మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రమోద్‌కుమార్, ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

**పోడూరు, న్యూస్‌టుడే:** అప్పన్నపేట

24-09-2022
Sakshi

# ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో స్వచ్ఛ భారత్

పాలకొల్లు అర్బన్: స్థానిక శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులను చైతన్యవంతులను చేశారు. కళాశాల ప్రాంగణం అంటే అమ్మ ఒడి లాంటిదన్నారు. ఈ ప్రాంగణాన్ని విద్యార్థులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులతో కలిసి పిచ్చి మొక్కలు, చెత్త, చెదారం తొలగించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు నాడు-నేడు పథకంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలకు నిధులు మంజూరు చేశామన్నారు. అయితే తొలిసారిగా డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులకు రూ.1.25కోట్లు మంజూరుకు ప్రతిపాదించామన్నారు. త్వరలో ఈ నిధులు మంజూరు కానున్నట్లు శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మునిసిపల్ కమిషనర్ సెట్టిబత్తుల ప్రమోద్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు వంక సత్తిబాబు, పెదగోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దా చంద్రకళ, చిట్టూరి ఏడుకొండలు, రావి నాగేశ్వరరావు, దొమ్మా సురేష్, తటుపూరి భుజంగరావు, బండి రమేష్, పైలా రాజశ్రీ, కడుపూడి నాగలక్ష్మి, శీలం సూరిబాబు, చీటీవేసన చిన్న, చెన్ను విజయ్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్

30-09-2022
Sakshi

# ఏఎస్ఎన్ఎం కళాశాల సెమిస్టర్ ఫలితాల విడుదల



డిగ్రీ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేస్తున్న ఏఎస్ఎన్ఎం ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అడ్డపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజరాజేశ్వరి తెలిపారు. గురువారం కళాశాలలో ఈ నెలలో జరిగిన డిగ్రీ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్, రెండవ సంవత్సరం నాలో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.కృష్ణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

28-09-2022
Sakshi

# ఘనంగా జాషువా జయంతి

నరసాపురం: నవయుగ కవితా చక్రవర్తిగా పేరుగాంచిన గుర్రం జాషువా జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గ్రేడ్‌–1 శాఖా గ్రంథాలయంలో జాషువా జయంతిని నిర్వహించారు. అల్లూరి సాంస్కృతికకేంద్రం నిర్వాహకుడు బాబాశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గబ్బిలం, పిరదౌసీ, కాందిశీకుడు వంటి కావ్యాలతో జాషువా నవయుగ కవితాచక్రవర్తిగా పేరు తెచ్చుకున్నారన్నారు. మట్టా సుధీర్‌ముక్తమస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో విద్యార్థులకు జాషువాకు సంబంధించి అంశాలపై పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. లైబ్రేరియన్ కేఎస్‌ఎల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

**టీజీబీఎస్ మహిళా కళాశాలలో..**

టీజీబీఎస్ మహిళా కళాశాలలో జాషువా జయంతిని నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సూలి శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారి కె.రజనీ ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.రాధ, జి.సాగర్, పి.ఝాన్సీలక్ష్మీ పాల్గొన్నారు.

**ఏఎస్‌ఎన్‌ఎం కళాశాలలో**



**గ్రంథాలయంలో జాషువా అంశంపై నిర్వహించిన పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు**

పాలకొల్లు సెంట్రల్‌: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి గుర్రం జాషువా జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల ఆవరణలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ మహాకవి జాషువా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు బి.సుబ్బాలక్ష్మి, అధ్యాపకులు జి.శ్రీనివాస్, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.



**గుర్రంజాషువా చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి**

**అక్షర యోధుడు గుర్రం జాషువా**

పెనుగొండ: ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. బుధవారం జాషువా 127వ జయంతిని పురస్కరించుకొని కొడమంచిలిలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, పంచాయతీ సభ్యుడు బొక్కా మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

Andhra Jyothi
15-10-2022

# తారతమ్యం లేని విద్యాప్రమాణాలతోనే మెరుగైన సమాజం

**పాలకొల్లు, పట్టణం, పోడూరు, న్యూస్ టుడే:** నాణ్యమైన విద్యకు పోటీ పడాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. పాలకొల్లులో శుక్రవారం నిర్వహించిన ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. సామాన్యులకు నాణ్యమైన విద్యతో పాటు వైద్యం అందాలన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా విద్యాప్రమాణాలు అందినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఏఎస్ఎన్ఎం కళాశాల ఏర్పాటుకు దాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చి పాలకొల్లు కీర్తిని ఇనుమడింపచేశారన్నారు. ఎమ్మెల్యే రామానాయుడు, జడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్, వేదికపై గజల్ శ్రీనివాస్, రామానాయుడు, కవురు తదితరులు**

**కోడి రామకృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటుకు కృషి : మంత్రి**

దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వం సహకారంతో పాలకొల్లులో ఏర్పాటు చేస్తామని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. గజల్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో కారుమూరి పాల్గొన్నారు. కోడి రామకృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని పూర్వ విద్యార్థుల కోరిక మేరకు కారుమూరి స్పందించారు. సభా వేదికపై నుంచే చరవాణిలో కలెక్టర్ ప్రశాంతితో మాట్లాడారు. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ఏర్పాటు చేద్దామని కలెక్టరు చెప్పినట్లు మంత్రి వెల్లడించారు. విశ్రాంత అధ్యాపకులు, ప్రస్తుతం పని చేస్తున్న అధ్యాపకులతో పాటు పలువురు కళాశాల సిబ్బందిని మంత్రి సన్మానించారు.

Sakshi

15-10-2022

# ఘనంగా ఏఎస్ఎన్ఎం స్వర్ణోత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: సామాజిక స్పృహ కలిగిన ఎందరో మహానుభావులు ఇక్కడ జన్మించారని అలాంటి క్షీరపురి గడ్డపై కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం పాలకొల్లు పట్టణంలో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన స్వర్ణోత్సవ సమాపనోత్సవ కార్యక్రమంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా చేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య కోసం పోటీ పడాలన్నారు. సామాన్యుడికి విద్య, వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాసు మాట్లాడుతూ పాలకొల్లులో కళాశాల ఏర్పాటుకు నాటి దాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి తన ఆస్తిని విక్రయించి ఆ రోజుల్లో రూ.లక్ష రూపాయలు డొనేషన్ ఇచ్చారన్నారు. ఇటీవల కళాశాలను పరిశీలించగా కళాశాల అభివృద్ధికి రూ. 1.32 కోట్లు అవసరమని ప్రిన్సిపాల్ తెలిపారన్నారు. త్వరలోనే నాడు నేడు ద్వారా కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో ముందుగా మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, గజల్ శ్రీనివాసు, కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం 1968 నుంచి ఇప్పటి వరకూ ఏఎస్ఎన్ఎం కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ 1969లో ఈ కళాశాలలో చదివానని.. మా నాన్న డాక్టర్ చేయాలనుకున్నారు.. డైరెక్టర్ అయ్యానని చెప్పారు. ముందుగా కళాశాలలో చదువుకుని అమరులైన పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, హాస్య కథాంశాలను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాశ్, జిల్లా విద్యాధికారి ఆర్.వెంకటరమణ, డాక్టర్ సిహెచ్ సత్యనారాయణమూర్తి, రాయప్రోలు భగవాన్, అద్దేపల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పాతపాటి సర్రాజు, పెండ్ర వీరన్న, గజల్ శ్రీనివాస్,



స్వర్ణోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్

Eenadu

15-10-2022

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం : మంత్రి కారుమూరి

## ఘనంగా ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలల స్వర్ణోత్సవ వేడుకలు

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 14: సమాజ అభివృద్ధి విద్యతోనే సాధ్యపడుతుందని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పాలకొల్లులోని అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి (ఏఎస్ఎన్ఎం) ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల స్వర్ణోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమానికి పూర్వ విద్యార్థి డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ విద్య కోసం రాష్ట్రప్రభుత్వం వేలాది కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కోడి రామకృష్ణ కాంస్య విగ్రహాన్ని పాలకొల్లులో నెలకొల్పాలని పలువురు చేసిన సూచనలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రముఖ సినీ దర్శకుడు, పూర్వ విద్యార్థి రేలంగి నరసింహారావు మాట్లాడుతూ ఈ కళాశాలలో తనతో పాటు ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ కూడా చదివారని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం కళాశాల పూర్వ ప్రిన్సిపాల్స్, పూర్వ అధ్యాపకులు, సిబ్బందిని సత్కరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీకే మల్లేశ్వరరావు కళాశాలకు వసతులు కల్పించాలని మంత్రికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి సర్రాజు, ఎంబీసీ ఛైర్మన్ పెండ్ర వీరన్న, ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లం ఆనంద ప్రకాష్, మాజీ ఎంఎల్‌సీ మేకా శేషుబాబు, యడ్ల తాతాజీ , తదితరులు ప్రసంగించారు. ముచ్చర్ల సత్యనారాయణ, మేడికొండ రామదాసు, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, లక్ష్మీ ప్రసాద్, కేవీ నరసింహారావు, కొయ్యాన జయసూర్య, తటవర్తి కృపమూర్తి, కేవీఎస్ మధుసూదన రాజు, డాక్టర్ కె . రఘురామరాజు, వత్సవాయి శ్రీనివాసరాజు, దాసరి యూఆర్ గణేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు

Sakshi

23-11-2022

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా కళాశాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కొమ్ముల మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకపఠనం అలవర్చుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం బెస్ట్ యూజర్స్‌కు రూ. 5వేలు బహుమతి ఇస్తానని ప్రకటించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి రంగారావు బెస్ట్ రీడర్‌కు రూ.2 వేలు బహుమతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ లైబ్రేరియన్ టి.కృష్ణ, వీవీహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజులుగా జరిగిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.రవికిరణ్, బి.కుమార్ వెంకటేష్, వై.శేషగిరిరావు, కె.వెంకటేశ్వరరావు, ఎం.ఫణీంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



**విజేతలకు బహుమతులు అందజేస్తున్న మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి**

02-12-2022

ఈనాడు

epaper.eenadu.net

డిగ్రీ కళాశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి... పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: [illegible]



[illegible]

Date : 02/12/2022 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI ) PageNo :

Andhra Jyothi

02-12-2022

పాలకొల్లులో : పాలకొల్లు శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజ రాజేశ్వరి మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి ప్రమాదకరమైనదని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కాలేజీ నుండి ర్యాలీగా వెళ్లి యడ్ల బజారు సెంటర్ వద్ద భారీ మానవహారం నిర్వహించారు. రెడ్ రిబ్బన్ క్లబ్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం. రామకృష్ణ, డాక్టర్ బి.సుబ్బలక్ష్మి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి

## క్విజ్ పోటీల్లో లిఖీ జాయిస్‌కు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - పాలకొల్లు [illegible]



[illegible]

# సాక్షి

# ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి



మొగల్తూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది



కార్యక్రమంలో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బుజ్జి



జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా మెమెంటో అందుకుంటున్న లిల్లీ జాయిస్

మొగల్తూరు: ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలని డా.డి దివ్యభారతి కోరారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నాయన్నారు. డా. దినేష్, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసరావు, ఆసుపత్రి సిబ్బంది కె సాంబశివరావు, కిశోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యాయ సహాయం**

నరసాపురం, నరసాపురం రూరల్: ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బుజ్జి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నిరోధక దినోత్సవం సందర్భంగా రుస్తుంబాద లెప్రసీ ఆసుపత్రి వద్ద నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. వివిధ కేసుల్లో ఇరుక్కుని, ఆర్థిక స్తోమత లేని ఎయిడ్స్ రోగులకు ఉచితంగా న్యాయ సహాయం అందించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు బందెల జాన్ కెనడీ, నారి శ్రీనివాస్, బెతెస్ధ ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్ శరత్ పాల్గొన్నారు.

**ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ**

పాలకొల్లు సెంట్రల్: వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఏలూరు డీఎంహెచ్‌ఓ అండ్ జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో నవంబర్ 18న నిర్వహించిన పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లా క్విజ్ పోటీల్లో పట్టణానికి చెందిన అల్లే వల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండ్ ఇయర్ బిజెడ్‌సీ విద్యార్థిని గోలి లిల్లీ జాయిస్ జిల్లా ఫస్ట్ ప్రైజ్ సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.బి రాజరాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు, లోక్ అదాలత్ జడ్జి రాజేశ్వరి చేతుల మీదుగా మెమెంటో అందుకున్నట్లు తెలిపారు. అలాగే ఎయిడ్స్ డే సందర్భంగా కళాశాల విద్యార్థులు పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని లిల్లీ జాయిస్‌ను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆర్. మల్లేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ఎస్ రమేశ్‌కుమార్, టీపీఎంఓ జె రాంప్రసాద్, సుధీర్, ఎం రాముదాసు పాల్గొన్నారు.

**పీహెచ్‌సీ పరిధిలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ**

ప్రాణాంతక వ్యాధి అయిన ఎయిడ్స్‌పై ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని [illegible] అర్బన్ పీహెచ్‌సీ వైద్యులు డా.జాన్ వియా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన**

యలమంచిలి: విద్యార్థి దశ నుంచే ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని సమర్థంగా అరికట్టవచ్చని వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం కనకాయలంక గ్రామంలో దొడ్డిపట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, గ్రామ కార్యదర్శి ముఖ్తార్ అలీ, మహిళా పోలీస్ మణి, ఎంఎల్‌హెచ్‌పీ వై లావ, ఏఎన్ఎం జి లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఎస్ శకుంతల, పుష్పవతి, సత్యవతి, సమత వి. కనకదుర్గ, ఆశా వర్కర్ టి కుమారి, వి. మంగాదేవి, వైఎస్సార్ సీపీ నాయకుడు పులి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

Date: 02/12/2022, Edition: West Godavari(Narasapuram), Page: 11
Source : https://epaper.sakshi.com/

Sakshi
14-12-2022

# ఘనంగా ఎస్ఎస్ఎం కళాశాల స్నాతకోత్సవం



ఎస్ఎస్ఎం కళాశాల స్నాతకోత్సవంలో పాల్గొన్న పోలా భాస్కర్, నన్నయ్య యూనివర్సిటీ వీసీ జగన్నాథరావు

పాలకొల్లు సెంట్రల్: ప్రతి విద్యార్థికి గ్రాడ్యుయేషన్ డే అనేది ముఖ్యమైనదని కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్ తెలిపారు. మంగళవారం స్థానిక అల్లూరి శ్రీ సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మొదటి స్నాతకోత్సవం కార్యక్రమానికి పోలా భాస్కర్, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఎం.జగన్నాథరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలా భాస్కర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యా ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ సీహెచ్ కృష్ణ, అకాడమిక్ గైడింగ్ ఆఫీసర్ తులసి మస్తానమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**అసాధ్యాన్ని సుసాధ్యం చేయాలి**

విద్యార్థులు ఎప్పుడూ అసాధ్యం అనుకున్న వాటిని కూడా సుసాధ్యం చేసుకునేలా ప్రణాళికను సిద్ధం చేసుకుని విజయం సాధించేలా లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ మొక్క జగన్నాథరావు తెలిపారు. మంగళవారం స్థానిక బీఆర్ఎంఆండ్‌కే కెరీర్ కాలేజ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ సెల్ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కేవీఆర్ వరప్రసాదరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఓ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Andhra Jyothi
14-12-2022





ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్నాతకోత్సవంలో నన్నయ వీసీ జగన్నాథరావు

# క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు

## నన్నయ యూనివర్సిటీ వీసీ జగన్నాథరావు

పాలకొల్లు అర్బన్, డిసెంబరు 13: ప్రతి విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. ఎఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో మంగళవారం జరిగిన స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్, కళాశాల విద్య ప్రాంతీయ సంచాలకులు సీహెచ్ కృష్ణ అకడమిక్ గైడింగ్ ఆఫీసర్ తులసి మస్తానమ్మ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత చదువులు చదవాలని, ప్రభుత్వ ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థి జీవితంలో గ్రాడ్యుయేషన్ డే మరుపురాని ఘట్టమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, అధ్యాపకులు, సీడీసీ కార్యదర్శి బీవీరామయ్య, పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. 2015-16 నుంచి 2021-22 వరకూ డిగ్రీ ఉత్తీర్ణులైన 300 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

16

Eenadu
14-12-2022



వేదికపై ఉపకులపతి జగన్నాథరావు, పోలా భాస్కర్ తదితరులు

# డిగ్రీ పట్టాతో సుస్థిర స్థానం

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** డిగ్రీ పట్టా సాధించడం జీవితంలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకోవడానికి మార్గమని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం.జగన్నాథరావు అన్నారు. స్థానిక అల్లూరి సత్యనారాయణమూర్తి డిగ్రీ బీజేఆర్ కళాశాల మంగళవారం నిర్వహించిన స్నాతకోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనది ముఖ్యంగా డిగ్రీలో చేరే యువతీ యువకులు లక్ష్యాలు ఏర్పరుచుకోవాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్, కళాశాల ప్రాంతీయ సంచాలకులు సీహెచ్ కృష్ణ, ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి మాట్లాడారు. అనంతరం 300 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్, టి.కృష్ణ అధ్యాపకులు పాల్గొన్నారు.

Sakshi
29-12-2022

# ఏఎస్ఎన్ఎం విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన ఏఎస్ఎన్ఎం విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ కోర్సు ఆన్‌లైన్ పరీక్షల్లో ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కళాశాల జేకేసీలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ ఆన్‌లైన్ పరీక్షల్లో 38 మంది విద్యార్థులు పాల్గొనగా 20 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. జేకేసీ కోఆర్డినేటర్ కె. పద్మావతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జేకేసీ ద్వారా విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని అన్నారు. జేకేసీ ట్రైనర్ ఎం కిరణ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ABN Andhra Jyothi
29-12-2022

## 'మైక్రోసాఫ్ట్' కోర్సుకు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



కోర్సుకు ఎంపికైన విద్యార్థులు

పాలకొల్లు అర్బన్, డిసెంబరు 28: ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేకేసీ విద్యార్థులు 20 మంది మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్ కోర్సుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్, జేకేసీ ఛైర్మన్ బి.రాజరాజేశ్వరి తెలిపారు. కళాశాల జేకేసీలో శిక్షణ పొందిన విద్యార్థులు మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ ఆన్‌లైన్ పరీక్షలకు తమ కళాశాల నుంచి 38 మంది హాజరు కాగా 20 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. బుధవారం కళాశాలలో విద్యార్థులను జేకేసీ కో ఆర్డినేటర్ కె పద్మావతి, ట్రైనర్ ఎం.కిరణ్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

Sakshi
07-01-2023

## ఘనంగా అద్దేపల్లి జయంతి



అద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: క్రీడలకు మంచి పేరు తెచ్చిన విద్యావేత్త, దాతృత్వశీలి, విద్యాదాత స్వర్గీయ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి సేవలు మరువలేనివని కళాశాల ప్రిన్సిపాల్ బి.వి మల్లేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కళాశాల దాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 123 వ జయంతి కార్యక్రమం ఏఎస్ఎన్ఎం డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే డిగ్రీ కళాశాలలో వాసవి క్లబ్ డైమండ్ ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి అద్దేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి రాజరాజేశ్వరి, అద్దేపల్లి మోహన్‌దాస్, అద్దాల వాసు, గాదె సుబ్బారావు, సీహెచ్ రామకృష్ణ, బి.విజయ్ భాస్కర్, రేపాక మహేష్, పద్మశ్రీ, వనుకూరి పుల్లయ్య, వి నాగరాజు పాల్గొన్నారు.

Andhra Jyothi
07-01-2023

## అద్దేపల్లి సూర్యనారాయణ మూర్తి జయంతి

పాలకొల్లు అర్బన్, జనవరి 6: అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి జయంతిని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజ రాజేశ్వరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి మల్లేశ్వరరావు అద్దేపల్లి విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గాదె సుబ్బారావు, సీహెచ్ రామకృష్ణ, వి భాస్కర్, రేపాక మహేష్, వి సంధ్య, వనుకూరి పుల్లయ్య, వి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

Eenadu
07-01-2023

## స్ఫూర్తి ప్రదాత అద్దేపల్లి

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: పాలకొల్లు డైమండ్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 123వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి) పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.రాజేశ్వరి, అద్దేపల్లి మోహన్‌దాస్, గాదె సుబ్బారావు, అద్దాల వాసు, రేపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి విలువైన భూమివితరణంతో పాటు మాజీ ఎమ్మెల్యే, దాతగా పాలకొల్లు ప్రాంతంలో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 123వ జయంతి అద్దేపల్లి సత్రం దగ్గర శుక్రవారం నిర్వహించారు. తొలుత పాల్గొన్న ఎమ్మెల్యే అద్దేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ దానమిచ్చే దేవత ఎవరైతే ఉంటారనే సామెతకు అద్దేపల్లి లాంటి వారిని చూసే మనం చలోక్తి చెప్పుకుంటామన్నారు. సేవలను ప్రశంసించారు. భాజపా నాయకుడు అన్నమల్ల కిషోర్, తెదేపా నాయకులు జీవీ, కర్నేని రోజారమణి, పెన్మెత్స బాబు తదితరులు పాల్గొన్నారు.

Srichakra
07-01-2023

# మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి జయంతి వేడుకలు

శ్రీచక్ర, పాలకొల్లు

పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ఎస్ ఎన్ ఎం గవర్నమెంట్ కళాశాల స్థాపకుడు 123 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి కళాశాల దాత అయిన శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి విగ్రహానికి పూల మాలతో అలంకరించి ఆయన గొప్పతనాన్ని వివరించారు. 1968వ సంవత్సరంలో పాలకొల్లులో స్థలాన్ని మరియు నగదును సమకూర్చి ప్రభుత్వ కళాశాలను స్థాపించి, ఈరోజు జిల్లాలోని ఏకైక ప్రభుత్వ అటానమస్ కళాశాలగా గుర్తింపబడటం తమకు గర్వకారణమని ఆయనను కొనియాడారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వీకే మల్లేశ్వరరావు గారు మాట్లాడుతూ శ్రీ అదేపల్లి సత్యనారాయణ మూర్తి విద్యా వ్యవస్థకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి మనవడు అద్దేపల్లి మోహన్ దాస్ , కళాశాల సిపిడిసి సెక్రెటరీ డాక్టర్ బి.రాఘవయ్య, డాక్టర్ బాబ్జి, అకడమిక్ సభ్యులు శ్రీనాథ్, బిఆర్ కాంత్,. అప్పారావు ప్రిన్సిపల్ ఎస్వీ రంగారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


అద్దేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాబ్జి

Sakshi
12-01-2023

# ఏఎస్ఎన్ఎం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు


ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యా కమిషనరేట్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ అనురాధ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల విద్యా కమిషనరేట్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, అంకితభావంతో విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, డాక్టర్ వి.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

11-01-2023

# ఏఎస్ఎన్ఎం కాలేజీలో సంక్రాంతి సంబరాలు

పాలకొల్లు

పట్టణంలో ఆదర్శ [illegible] ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో కళా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. తొలిరోజు సంక్రాంతి ముగ్గుల కార్యక్రమం, విద్యార్థినులకు కుర్చీ పోటీలు, విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆదర్శ హెచ్ఆర్ పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచే మాటలు మాట్లాడారు. సంక్రాంతి ముగ్గుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కూరగాయలు పండ్లు బహుమతిగా అందజేశారు. రెండవ రోజు కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పాట పద్యాలు వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే [illegible] పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. [illegible] ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ [illegible] విజయలక్ష్మి, ఎన్. ప్రభావతి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే [illegible]

Andhra Jyothi

12-01-2023

## 'ఏఎస్ఎన్ఎం'లో ఫ్రెషర్స్ డే వేడుకలు

పాలకొల్లు టౌన్, జనవరి 11 : ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. 2022-23 విద్యాసంవత్సరంలో కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా కళాశాల విద్యా కమిషనరేట్ డిప్యూటీ అకౌంట్స్ ఆఫీసర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ [illegible] శ్రీనివాసరావు, స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ [illegible] లక్ష్మి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

25-01-2023

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



పాలకొల్లులో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



మొగల్తూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు



బూరుగుపల్లిలో సమావేశంలో పాల్గొన్న విద్యార్థినులు

పాలకొల్లు సెంట్రల్: బాలికలందరూ బాలురుతో సమానంగా విద్యలో పోటీపడాలని వైద్యాధికారి డాక్టర్ జాన్ లియో తెలిపారు. స్థానిక జీపీఎస్‌విఐఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాన్‌లియో బాలికల సంరక్షణ కోసం ఐరన్ మాత్రలను అందజేసి, హెచ్‌బీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, నిట్టల శైలజ పాల్గొన్నారు. అలాగే స్థానిక అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు డాక్టర్ బి.సుబ్బలక్ష్మి, డాక్టర్ ఎం.రామకృష్ణ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.యామిని తదితరులు పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, ఏపీఎస్ఏ సీడీసీ జిల్లా మేనేజర్ ఎ.రెడ్డి, శిరీష, మురళీకృష్ణ పాల్గొన్నారు.

**మొగల్తూరులో..**

మొగల్తూరు: బాలికలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందుండేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్ కోరారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.అనిత కుమారి, సీడీపీఓ బి.ఊర్మిల, సూపర్‌వైజర్ పద్మావతి, సర్పంచ్ పడవల మేరీ, ఏపీఎం సుభాషిణి పాల్గొన్నారు.

**యలమంచిలో..**

యలమంచిలి: బాలికల ఆరోగ్య, సామాజిక రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి అన్నారు. బాలిక దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు దొడ్డిపట్ల, మేడపాడు, యలమంచిలి సెక్టార్లలోని ఉన్న అన్ని పాఠశాలల్లో మంగళవారం పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.

**పెనుగొండలో..**

పెనుగొండ: బాలికలు అన్ని రంగాల్లో ఎదిగి ముందంజ వేయాలని పెనుగొండ ఎస్కేవీఆర్ ఎస్కేకేపీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం ఇందుకూరి పద్మావతి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం పెనుగొండ బాలికోన్నత పాఠశాలలో అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఎం.విజయకుమారి, డబ్ల్యూపీఎస్ జి.సరస్వతి, ఎం.కుసుమ, ప్రిస్కిల్లా, ఉమామహేశ్వరి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.అలాగే సిద్ధాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 10 అంగన్‌వాడీ కేంద్రాలు సంయుక్తంగా బాలికల జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు వీఎంఎం రూతుకుమారి, హెచ్ఎం కె.శ్రీరామచంద్రమూర్తి, సచివాలయ మహిళా పోలీసులు కె.తనయ, వి.కరుణ పాల్గొన్నారు.

**ఆలమూరులో..**

పెనుమంట్ర: బాలికలు విద్యావంతులై చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బట్టమగుటూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెల్త్‌ఎడ్యుకేటర్ రామారావు అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలమూరులోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెనుమంట్ర ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికా అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు ఆర్.నాగలక్ష్మి, జె.ఆదిలక్ష్మి, బట్టమగుటూరు పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ రామారావు, హెచ్ఎం ఎం.రాజేశ్వరి, పీహెచ్ రవీనా తదితరులు పాల్గొన్నారు.

**నరసాపురంలో..**

నరసాపురం రూరల్: లింగ వివక్షత, యుక్త వయస్సులో ఎదుర్కొనే పలుసమస్యలు గురించి బాలికలంతా అవగాహన కల్పించుకోవాలని సీతారామపురం క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌ఓ) సేంపూడి సారారాణి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సీతారామపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బాలికలకు వివిధ అంశాలపై సారారాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తోట మీనాకుమారి, మహిళాపోలీస్ పెంపన వాసంతి, హెల్త్ అసిస్టెంట్ రవి, అంగన్‌వాడీ కార్యకర్తలు నల్లి జయకుమారి, నల్లి నిర్మల పాల్గొన్నారు.

Andhra Jyothi
25-01-2023



# బాలికలు ధైర్యంగా సమస్యల్ని ఎదుర్కోవాలి

## విద్యా సంస్థల్లో బాలికా దినోత్సవ కార్యక్రమాలు

పెనుగొండ, జనవరి 24: బాలికలు సమాజంలో ఎదురైన సమస్యలను ధైర్యంగా ఎదుర్కొవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం. విజయకుమారి అన్నారు. పెనుగొండలో ఎస్‌కెవీఆర్ అండ్ ఎస్‌వీకేపీ గరల్స్ హైస్కూలులో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

**ఆకివీడు:** ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకాంతం అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. బాలికలను బాలురుతో సమానంగా చూడాలన్నారు. వివక్షతకు గురిచేయరాదన్నారు. ఆడపిల్లలను వద్దనుకుంటే అమ్మలను కోల్పోతామన్నారు. ఆడా మగా తేడా లేకుండా అన్ని రంగాల్లో ముందుండేలా పిల్లలను తల్లిదండ్రులు తీర్చిదిద్దాలన్నారు.

**పాలకొల్లు అర్బన్:** ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, హెచ్ఎం వై.ప్రభాకర శాస్త్రి, ఉమెన్ క్లబ్ అధ్యక్షురాలు కర్నేన రోజారమణి పాల్గొన్నారు. వీవర్స్ కాలనీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు నిట్టల శైలజ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టక ముందే వివక్షకు గురి అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**మొగల్తూరు:** బాలికలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుండేలా తల్లిదండ్రుల అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఆర్‌సి ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసినకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.అనిత కుమారి, సీడీపీవో బి.ఊర్మిళ, సూపర్‌వైజర్ పద్మావతి, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం రూరల్:** బాలికల హక్కులను కాపాడాల్సిన బాధ్యత



పెనుగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సమాజంపై ఉందని శశి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బాలికా దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం విద్యార్థుల ఆధ్వర్యంలో బాలికల ఔన్నత్యాన్ని చాటుతూ రంగవల్లులు వేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, డైరెక్టర్ కె. భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**అత్తిలి:** ఆరవల్లి అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం బాలికా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. సర్పంచ్ వెలగల సుస్మిత, ఉపసర్పంచ్ వెలగల అమ్మిరెడ్డి, ఎంపీఎల్‌ఓ ప్రసాద్, ఉండ్రాజవరపు రాణి పాల్గొన్నారు.

**తణుకు:** బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్‌జీవో కాలనీ యూపీహెచ్‌సీ వైద్యులు పృథ్వీరాజ్, మహిళా పోలీసు కె.మోహనకృష్ణ, హెల్త్ సెక్రటరీ మార్తమ్మ పాల్గొన్నారు.

Sakshi - 26-01-2023



# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి


నరసాపురంలో సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ


మేడపాడులో సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ


మొగల్తూరులో సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు


కొడమంచిలిలో సీనియర్ సిటిజన్లను సత్కరిస్తున్న చాంబర్ అధ్యక్షుడు సీతారామ్

నరసాపురం రూరల్: 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కలిగి ఉండాలని నరసాపురం నరసాపురం సబ్ కలెక్టర్ మల్లవరపు సూర్యతేజ సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నరసాపురం మండలం పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తించి అర్హులంతా ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. సీనియర్ ఓటర్లకు, వికలాంగ ఓటర్లకు శాలువా కప్పి సత్కరించారు. నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను అందించారు. తొలుత సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి పట్టణంలోని ప్రధాన రహదారి గుండా గాంధీబొమ్మ వరకూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సబ్ కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నాగదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవి, తహసీల్దార్ ఫాజిల్, ఎంపీడీఓ ఎస్వీ శివ ప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

**యలమంచిలిలో..**

యలమంచిలి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని మేడపాడు ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మేడపాడు గ్రామ సచివాలయం వద్ద సీనియర్ ఓటర్లను ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా ఓటుతో ఏం మారదని ఎవరూ అనుకోవద్దని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మన్నే మాధురి, వీఆర్వో తోట శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పులపర్తి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**మొగల్తూరులో..**

మొగల్తూరు: సమర్థులైన, నిష్పక్షపాతంగా వ్యవహరించే నాయకుడిని ఎన్నుకునేందుకు ప్రతీ ఒక్కరి చేతుల్లోనూ ఎన్నికలనే ఆయుధం ఉందని ఆ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి అనిత కుమారి పిలుపునిచ్చారు. 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పెన్మెత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, ఆర్‌ఐ శిరీష తదితరులు పాల్గొన్నారు.

**పాలకొల్లులో...**

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరూ తమ ఓటు హక్కును కలిగిఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి కృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎలక్షన్ డి టి సుగుణ సంధ్య పాల్గొని మాట్లాడుతూ ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీదేవి, జ్యోత్స్నారాణి, మహాలక్ష్మి, నోబుల్ రాజు పాల్గొన్నారు.

**ఆచంటలో..**

పెనుగొండ: జాతీయ ఓటరు దినోత్సవం ఆచంట మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, ఆయా పంచాయతీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వద్ద సీనియర్ సిటిజన్లను సత్కరించి ఓటు హక్కు విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పైట్ల కిషోర్ పాల్గొన్నారు.

**పెనుగొండ మండలంలో**

పెనుగొండలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేరు క్వీన్ ఆధ్వర్యంలో బాలికలు భారీ ర్యాలీ నిర్వహించి ఓటు విశిష్టతపై అవగాహన కల్పించారు. సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. వెలుమవారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిద్ధాంతం, ఇలపర్రు, వడలిల్లోనూ ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు జి.గురుమూర్తి రెడ్డి పాల్గొన్నారు.

27-01-2023

Sakshi

**పాలకొల్లు సెంట్రల్:** భారత గణతంత్ర దినోత్సవం పుర స్కరించుకుని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సంఘ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనం తరం గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేపాళ ప్రవీణ్ భాను, వాళం బాపిరాజు, బొండాడ చినబాబు, చక్కా చిన్నగోళ్లబాబు తదితరులు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ కార్యాలయం గాంధీ భవనం వద్ద యడ్ల శివాజీ, బీజేపీ కార్యాలయం వద్ద కొల్లి నర్సింహమూర్తి, ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

**పోడూరులో..**

## బేస్‌బాల్ టీంకు ఎంపిక



బేస్ బాల్‌కు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

**పాలకొల్లు సెంట్రల్:** కాకినాడ పీఆర్ కాలేజీలో ఈనెల 1న జరిగిన నన్నయ్య యూనివర్శిటీ బేస్ బాల్ మహిళల టీంకు అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి శుక్రవారం తెలిపారు. బేస్ బాల్ టీంకు ఎంపికైన ఎస్‌కే జరీనా, పి లీలా కుమారి విద్యార్థినులు ఇద్దరూ ఈ నెల 24న గౌహతి (అస్సాం)లో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ బేస్ బాల్ టోర్నమెంట్లో పాల్గొంటారన్నారు. విద్యార్థినులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ ఎం రామకృష్ణ, పీడీ జి. మహేష్ తదితరులు అభినందించారు.

05-02-2023

Sakshi

## సాఫ్ట్‌బాల్ పోటీలకు ఏఎస్ఎన్ఎం విద్యార్థి

**పాలకొల్లు సెంట్రల్:** సౌత్‌జోన్ సాఫ్ట్‌బాల్ పోటీలకు కళాశాల నుండి విద్యార్థిని ఎంపికైనట్లు అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి శనివారం తెలిపారు. పంజాబ్‌లో జరిగే ఇంటర్ యూనివర్శిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ తరుపున బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని షేక్ జరీనా ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ ఎం.రామకృష్ణ, పీడీ జి.మహేష్ తది తరులు జరీనాను అభినందించారు.

24-02-2023

Sakshi

## ఏఎస్ఎన్ఎం కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాల విడుదల

**పాలకొల్లు సెంట్రల్:** స్థానిక అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరిలో నిర్వహించిన ఫస్ట్ సెమిస్టర్, థర్డ్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. సెమిస్టర్ ఫలితాలను డాక్టర్ ఎస్వీ రంగారావు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ టి.కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.





# ప్రభుత్వ కళాశాలలో సైన్స్ దినోత్సవం

పాలకొల్లు నుండి న్యూ గోదావరి నెట్వర్క్ ప్రతినిధి ఉదయభాస్కర్: పాలకొల్లు శ్రీఅడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల లో సర్ సివి రామన్ జాతీయ సైన్స్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాజ రాజేశ్వరి పాల్గొని ప్రసంగించారు.

సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్. ఆయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని మరో వక్త రసాయన శాస్త్ర అధ్యాపకుడు వంశీ గుర్తు చేసారు.

భౌతికశాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి పద్మలత మాట్లాడుతూ ఈ రోజున డీ ఆర్ డీ ఓ ఇస్రో వంటి సంస్థల్లోకి ముందస్తు అనుమతి లేకుండానే సందర్శనకు అనుమతినిస్తారని. విద్యార్థులకు తెలియచెప్పారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రామకృష్ణ భౌతిక మరియు రసాయనశాస్త్ర అధ్యాపకులు శ్రీమతి రమామణి, జగపతి బాబు, పూజిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

01-03-2023
Sri Chakra

# ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ కళాశాలలో సైన్స్ దినోత్సవం

శ్రీచక్ర, పాలకొల్లు



సైన్స్ దినోత్సవం లో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజేశ్వరి

పాలకొల్లు శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల లో సర్ సివి రామన్ జాతీయ సైన్స్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు . కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్స్ పాల్ డాక్టర్ టి. రాజ రాజేశ్వరి పాల్గొని ప్రసంగించారు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి చరిత్ర పుటల్లో నిలిచారు. అంతేకాదు. విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ అందుకున్న ఏకైక ఆసియా వాసిగానూ చరిత్ర సృష్టించారు అని తెలియచెప్పారు. భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కా రంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడంలో, ప్రపంచస్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో, ఇలా ఇంకా ఎన్నో సాధించాలనుకోవడంలో, సాధించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువకట్టలేనిది అన్నారు. సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్. ఆయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని మరో వక్త రసాయన శాస్త్ర అధ్యాపకుడు వంశీ గుర్తు చేసారు. భౌతికశాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి పద్మలత మాట్లాడుతూ ఈ రోజున అన్ని సంస్థల్లోకి ముందస్తు అనుమతి లేకుండానే సందర్శనకు అనుమతినిస్తారు అని విద్యార్థులకు తెలియచెప్పారు. విద్యార్థిని విద్యార్థులు పలువురు ప్రముఖ భారతీయ శాస్త్రవేత్తల జీవితంలోని ముఖ్య ఘట్టాలను మరియు అందరికీ విశదీకరించారు. ఈ కార్యక్రమము లో జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రామకృష్ణ, భౌతిక మరియు రసాయనశాస్త్ర అధ్యాపకులు శ్రీమతి రమామణి, జగపతి బాబు, పూజిత విద్యార్థులు పాల్గొన్నారు.

08-03-2023
Sakshi

## సాంకేతికంగానూ అభివృద్ధి చెందాలి



మహిళలు సాంకేతికంగానూ పురుషులతో సమానంగా పోటీపడాలి. ప్రపంచ జనాభాలో సగంమంది పైగా మహిళలు ఉన్నా సాంకేతికంగా 259 మిలియన్ల మహిళలు అంటే 37 శాతం మంది మహిళలు ఇంటర్నెట్ ఉపయోగించడం లేదు. మహిళలు ఇంటర్నెట్ ఉపయోగించలేకపోయినా, ఆన్‌లైన్ సురక్షితంగా చేయలేకపోయినా అటువంటి వారికి డిజిటల్ స్పేస్‌పై అవగాహన కల్పించాలి.

\- టి.రాజరాజేశ్వరి, ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, పాలకొల్లు

08 - 03 - 2023

Eenadu

# సమస్య చిన్నదని ఉపేక్షించవద్దు: న్యాయమూర్తి

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** మహిళలపై జరిగే అన్యాయాలపై ఫిర్యాదు చేయాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.భానుసాయి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ మహిళా కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్య చిన్నదని ఉపేక్షించడం వల్లే ఎక్కువ అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. మహిళలకు సమస్య ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, భర్తకు చెప్పడం వల్ల కొంత వరకు పరిష్కారం లభిస్తుందన్నారు. మహిళల హక్కులు, జరిగే అకృత్యాలు, ఎఫ్ఐఆర్ నమోదు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.




పాలకొల్లు: మాట్లాడుతున్న భానుసాయి



మహిళలను సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** స్థానిక జీపీఎస్‌పీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు బి.భవానిదుర్గ, చంద్రకళ, రాజేశ్వరి, కె.వెంకటకుమారిలను సత్కరించారు.

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** మహిళల హక్కుల రక్షణకు చర్యలు చేపట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ ప్రభుత్వాన్ని కోరారు. మొగల్తూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఐద్వా, సీఐటీయూ శ్రామిక మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

11 - 03 - 2023

Sakshi

# ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి



మొగల్తూరులో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకొల్లులో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి



ఆచంటలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మొగల్తూరు: స్త్రీల విద్యాభివృద్ధి, వారి హక్కుల కోసం కృషి చేసిన సావిత్రి బాయి పూలేని ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని పలువురు నాయకులు కోరారు. శుక్రవారం సావిత్రి బాయి పూలే 126 వ వర్ధంతి నేపథ్యంలో మొగల్తూరు, ముత్యాలపల్లి గ్రామాల్లో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మొగల్తూరులో బీసీ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కుక్కల సత్యనారాయణ, పెంకే చంటి, రాయుడు కృష్ణ, మోటుపల్లి ముత్యాలరావు, కుక్కల సోమేశ్వరరావు, జక్కంశెట్టి రాంబాబు, మధు, గుడాల శ్రీను పాల్గొన్నారు.

**పెనుగొండలో..**

పెనుగొండ: భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే వర్ధంతిని శుక్రవారం ఆచంటశివారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విద్యారంగానికి చేసిన సేవ, బడుగు బలహీన వర్గాలకు చదువును చేరవేయడంలో భర్త జ్యోతీరావు పూలే కలసి చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.త్రిమూర్తులు, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, నాగమణి పాల్గొన్నారు.

**ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో**

పాలకొల్లు సెంట్రల్: మహిళల విద్య, సతీసహగమనం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సాయిత్రిబాయి పూలే చేసిన ఉద్యమాలు అద్వితీయమని కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. శుక్రవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సావిత్రిబాయి పూలే గురించి అనేక విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె. పార్థసారధి, కన్వీనర్ రామలక్ష్మి, డాక్టర్ వి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో రక్తదాన శిబిరం





16-03-2023



# ఏఎస్ఎన్ ఎం గవర్నమెంట్ కాలేజీలో రక్తదాన శిబిరం వినియోగదారుల దినోత్సవం








16-03-2023 Sakshi

# ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

పాలకొల్లు సెంట్రల్: మనిషి ఆపద సమయంలో ఉన్నప్పుడు రక్తదానం చేసి వారిని ఆదుకోవడం వల్ల ఒకరి ప్రాణంతో పాటు ఆ కుటుంబాన్ని కూడా కాపాడినవారవుతారని కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ ఆసుపత్రి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు, రెడ్ రిబ్బన్ క్లబ్, హెల్త్ కేర్ సెంటర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీ సమయంలో, డెంగీ జ్వరాల వల్ల ప్లేట్‌సెట్స్ పడిపోవడం వంటి సమయాల్లో రక్తదానం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు రక్తదానం చేయడంలో వెనుకడుగు వేయకుండా ఆపద సమయంలో ఆదుకునేలా ఉండాని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ పి పతాంజలి, డాక్టర్ ఎం స్వరూపరాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, గెస్ట్ ఫ్యాకల్టీ పి జ్యోత్స్న, వై విజయ్‌కుమార్, జి మహేష్, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

## వినియోగదారుల హక్కుల దినోత్సవం....

స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో వినియోగదారుని హక్కుల దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీరవాసరం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ యస్ వి రంగారావు మాట్లాడుతూ వినియోగదారులు ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా బిల్లు అడగాలని అన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు హక్కులపై పోస్టర్ ప్రదర్శన చేయగా ఈ ప్రదర్శనలో విజేతలకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు టి కృష్ణ, వి విజయలక్ష్మి, పి.దుర్గేశ్వరి, డి మన్మథరావు, పూర్వ విద్యార్థి శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

16 - 03 - 2023

# వినియోగదారుల హక్కులపై అవగాహనుండాలి

**పాలకొల్లు:** ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుని హక్కుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వీరవాసరం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎస్వి.రంగారావు విచ్చేసి మాట్లాడారు. ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని విద్యార్థులను కోరారు. వినియోగదారుని హక్కులపై అవగాహన కల్పించే విధంగా కళాశాల విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన చేశా. విజేతలకు సర్టిఫికెట్స్, బహుమతులు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి శ్రీహరిబాబు, వైస్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, విభాగాల అధిపతి టి.కృష్ణ పాల్గొన్నారు.

21-03-2023

Sakshi

# ప్రకృతిలో అంతరిస్తున్న దశలో పిచ్చుకలు

పాలకొల్లు సెంట్రల్: గతంలో పిచ్చుకలు ఇళ్ల వద్ద, చెట్లపై, కరెంటు తీగలపై గూళ్లు కట్టుకుని కిలకిలలాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేవని ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. సోమవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ స్పారో డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ నేడు మనుష్యులకు కూడా పిచ్చుకలు కనిపించడం లేదన్నారు. ప్రకృతిలో పిచ్చుకలు అంతరిస్తున్న దశకు చేరుకోవడానికి ప్రధాన కారణం రసాయన ఎరువులు, సెల్‌టవర్ల వల్ల వచ్చే రేడియేషన్, అధిక కాలుష్యం కారణమని అన్నారు. రాబోయే తరాలకు పిచ్చుకలు బొమ్మల్లో చూపించే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యం రామకృష్ణ, పి జ్యోత్స్న, హెప్సీబా, వై విజయ్‌కుమార్, జి మహేష్ పాల్గొన్నారు.



కళాశాలలో వరల్డ్ స్పారో డేలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

22-03-2023

Eenadu

# ప్రపంచ నీటి దినోత్సవం

**నరసాపురం, పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** నరసాపురం వైఎన్ కళాశాల ఆంధ్రానేవల్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విభాగ విద్యార్థులు పట్టణంలో నీటి వినియోగం, పరిశుభ్రత, రక్షణ తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రదర్శన చేశారు. అనంతరం గోదావరితీరాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఏవీవీ. అప్పారావు, ఎన్‌సీసీ అధికారులు పంకజ్‌కుమార్, రమణరావు, ఆశీషా, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు. ● పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జోనల్ అధ్యక్షుడు ఎస్.రంగారావు మాట్లాడుతూ నీరు లేకుంటే ప్రాణి మనుగడ ప్రశ్నార్థకమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి, అధ్యాపకులు జి.శ్రీనివాసరావు, జగదీశ్‌బాబు, పూజిత, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


గోదావరి తీరాన్ని శుభ్రంచేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

22-03-2023
Andhra భూమి

# ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ జల అటవీ దినోత్సవం





పాలకొల్లు పట్టణం (ఆంధ్రభూమి) పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో మంగళవారం ప్రపంచ జల దినోత్సవం ప్రపంచ అటవీ దినోత్సవం జరిగాయి అటవీ దినోత్సవం బాటనీ డిపార్ట్‌మెంట్ నిర్వహించగా జల దినోత్సవం రసాయన శాస్త్ర విభాగం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎస్ పి రంగారావు విశ్రాంతి ప్రిన్సిపల్ ఎస్ ఎం బి టి హాజరవగా ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ తిరుమలశెట్టి రాజేశ్వరి అధ్యక్ష ఉపన్యాసం చేశారు సమస్త జీవకోటికి ప్రాణాధారం నీరు అని నీరు లేనిదే ఈ భూమ్మీద ఎవరు బ్రతకలేరని ప్రపంచానికి ప్రతి నీటిబొట్టు విలువైనది అని అన్నారు ప్రతి ఒక్కరు భూగర్భ జలాలను పెంచుకోవాలని వర్షపు నీటిని భూగర్భంలో ఇంకేలా కృషి చేయాలన్నారు అడవులను మనమందరం కాపాడుకోవాలని అన్నారు అడవులలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు ప్రతి జీవరాశికి ప్రాణవాయువును అందిస్తున్నాయని ఓజోన్ పొరను కాపాడుతున్నాయని చెట్లను అడవులను నరికి వేయడం వల్ల కలిగే నష్టాలు గూర్చి ప్రిన్సిపల్ రాజేశ్వరి వివరించారు డాక్టర్ ఎస్ పి రంగారావు మాట్లాడుతూ చెట్లు సముద్రపు కోతను కాపాడుతున్నాయని ఓజోన్ పొర తగ్గటం వల్ల భూమిపై రకరకాల విపత్తులను అనేక వ్యాధులు సంభవిస్తున్నాయని చెట్లను పెంచడం వాటిని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.

24-03-2023
Sakshi

25-03-2023
Sakshi



# ఘనంగా అమరవీరుల స్మారక దినోత్సవం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అమరవీరుల స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కొత్తగా జాయిన్ అయిన పీజీ విద్యార్థులకు స్వాగతం పలికారు.



ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో అమరవీరుల స్మారక దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



పెనుగొండలో భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

**ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో..**

పాలకొల్లు సెంట్రల్: భారత దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో అతి చిన్న వయస్సులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అత్యంత కిరాతకంగా ఉరితీసి హతమార్చారని ఏపీ ప్రజా చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఇంటి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఓపెన్ ఎయిర్ థియేటర్ ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరా రామకృష్ణ, బెల్లంకొండ శ్రీనివాసరావు, హరి రామకృష్ణ, గంజి మోహన్ రాజా, గంగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జీపీఎస్‌వీఆర్ఎమ్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలోను గురువారం పాలకొల్లు రైజింగ్ క్లబ్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కాపవి మాని, హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్, క్లబ్ సభ్యులు వసంత లక్ష్మి, రేపాక మీనామణిదీప్తి తదితరుల పాల్గొన్నారు.

**పెనుగొండలో..**

పెనుగొండ: బ్రిటిష్ సైన్యాన్ని తరిమి కొట్టడానికి దేశభక్తులు, అమరవీరుడు భగత్ సింగ్ ప్రాణ త్యాగం చేశారని సీపీఎం మండల కమిటీ సభ్యుడు షేక్ పాదుషా అన్నారు. గురువారం పెనుగొండలో భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, గుబ్బల సత్యనారాయణ, మాదాసు నాగేశ్వరరావు, నీలాపు ఆదినారాయణ, నాగిరెడ్డి గంగారావు, కీలం ఏసు పాల్గొన్నారు.

**ఆచంటలో**

ఆచంటలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక సంత మార్కెట్ నుంచి రామేశ్వర స్వామి సత్రం మీదుగా ఆచంట కవేరీ సెంటర్ వరకూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు రాయపల్లి మధుకిరణ్ తమరాపు దుర్గా ప్రసాద్, కునుమేజయరాజు, ఇందుకూరి సూర్యనారాయణ రాజు, తోటపల్లి సత్యనారాయణ, కేతా భవానీ శంకర్, సిర్రా నరసింహమూర్తి, పి.మోహనరావు, వద్దిపర్తి అంజిబాబులు పాల్గొన్నారు.

## ఏఎస్ఎన్ఎం కళాశాలలో క్షయ నివారణ దినోత్సవం




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం డిజిటల్ స్క్రీన్‌పై క్షయ వ్యాధి లక్షణాలు వాటి నివారణా చర్యలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జోత్స్న, డాక్టర్ ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

31-03-2023

Eenadu

## సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపిక



పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో అంతర కళాశాలల టోర్నమెంట్ పోటీల్లో ఏఎస్ఎస్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థి ఎ.విజయ్‌కుమార్ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. ఏప్రిల్ 4న పంజాబ్‌లో జరిగే ఆలిండియా అంతర విశ్వవిద్యాలయం సాఫ్ట్‌బాల్ టోర్నమెంటుకు నన్నయ విశ్వవిద్యాలయం తరఫున పాల్గొంటారని ఆమె తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని వైస్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు రామకృష్ణ, మహేష్ అభినందించారు.

30-03-2023

Sakshi

## సాఫ్ట్‌బాల్‌లో విద్యార్థి ప్రతిభ

పాలకొల్లు సెంట్రల్: గొల్లలమామిడి డీఎన్ఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో గత నెల 13న జరిగిన నన్నయ్య యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ కమిటీ సెలక్షన్లో కళాశాల డిగ్రీ విద్యార్థి ఎ.వి. విజయకుమార్ యూనివర్సిటీ టీంకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సందర్భంగా విజయకుమార్‌కు అభినందనలు తెలియజేశారు. విజయకుమార్ ఏప్రిల్ 4వన పంజాబ్‌లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ ఎం.రామకృష్ణ, పీడీ జి.మహేష్, తదితరులు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

19-04-2023

Sakshi

## మేధోసంపత్తి హక్కులపై అవగాహన



మేధో సంపత్తిపై ఆన్‌లైన్ అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం, వాణిజ్యశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులపై జాతీయస్థాయి ఆన్‌లైన్ అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన ఆన్‌లైన్ అవగాహనా సదస్సులో ముంబై పేటెంట్ ఆఫీసుకు సంబంధించిన ఏజెంట్ సుస్మితా రాహుల్ బల్సాన్ రిసోర్స్ పర్సన్‌గా మేధో సంపత్తి హక్కుల రకాలు, వాటి ప్రాముఖ్యత, ఏవిధంగా పొందవచ్చు? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి, అధ్యాపకులు టి.కృష్ణ, వి.విజయలక్ష్మి, పి.దుర్గేశ్వరి, కె.స్వర్ణలత పాల్గొన్నారు.

05-04-2023

Sakshi

## ఏఎస్ఎస్ఎం కళాశాలలో 84.45 శాతం ఉత్తీర్ణత

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం ఐదో సెమిస్టర్ ఫలితాల్లో 84.85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో 238 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనగా 201 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థిని రాపూరి కరుణకుమారి 92.8 శాతంతో కళాశాల మొదటి ర్యాంకు సాధించిందన్నారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి కృష్ణ, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

12-04-2023

Andhra Jyothi

పాలకొల్లు అర్బన్: స్థానిక ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మేధోసంపద హక్కులపై జాతీయ స్థాయి ఆన్‌లైన్ అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజ రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ముంబై పేటెంట్ కార్యాలయ ఏజెంట్ సుస్మితా రాహుల్ బల్సాన్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.

19-04-2023

Sakshi

# ఏఎస్ఎన్ఎం కళాశాల అడ్మిషన్ బ్రోచర్ల విడుదల



కళాశాల అడ్మిషన్ల బ్రోచర్లు విడుదలచేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల బ్రోచర్‌ను మంగళవారం విడుదల చేశారు. ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి, సీపీడీసీ సెక్రటరీ డాక్టర్ బీవీ రాఘవయ్య బ్రోచర్లను విడుదల చేశారు. ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో అన్ని వసతులతో కూడిన తరగతి గదులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటింటికీ వెళ్లి బ్రోచర్ల ద్వారా కళాశాల అత్యుత్తమ సేవలను వివరించనున్నట్లు తెలిపారు. బ్రోచర్లను డాక్టర్ రాఘవయ్య స్పాన్సర్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ల కన్వీనర్ వంశీ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ టి కృష్ణ, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ జి శ్రీనివాస్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ సుబ్బలక్ష్మి, కె. భద్రాచలం పాల్గొన్నారు.